# మనిషికి మరో మలుపు

జానకీబాల




ఆ వీధిలోకి వెళ్ళిచూస్తే ఓ చిన్న డాబా ఇల్లు కనిపిస్తుంది. ఒక వరండా— దానికి కుడిప్రక్క సిమెంటు స్తంభం మీదికి ప్రాకి ఒత్తుగా పెరిగిన సన్నజాజి ఉంటాయి.

వరండా గుమ్మానికి రంగు రంగుల తెర వ్రేలాడు తోంటుంది.

ఆ వరండాలో ఒక ప్రక్కగా నరసరావు పేట వాలు కుర్చీలో కాళ్ళు జాపుకు కూర్చుని, భవాన్స్ జర్నల్స్, డివైన్‌లైఫ్ సొసైటీ పుస్తకాలూ, చదువుకుంటూ, ఓ ముసలాయన ఎప్పుడూ అక్కడ కనిపిస్తాడు.

మొహంలో చికాకు తొణికిస లాడుతూ అప్పుడప్పుడు ఆయన పిల్లల్ని వేసే కేకలు ఆ వీధంట తిరిగే జనానికి పరిపాటే—

సాయంత్రాలవేళ 'పశుపతి రావుగారూ' అంటూ పక్కింటి మేడ ఆచార్లుగారు వంకర చేతికర్ర తిప్పుకుంటూ ఆయింటి మెట్లెక్కుతారు. ఇద్దరూ కాస్సేపు చద రంగం ఆడుతారు

ఆరోజు శనివారం—పూర్తిగా తెల్లారి పోయింది. పశుపతిరావు ఓసారి అట్నుంచి ఇటుదొర్లి,

'వెధవ దోమలూ—వెధవ సంతాను— దిక్కుమాలినయిల్లు... నిద్రపట్టిచావదు— నా బతుక్కి వీధరుగు దొరికింది పడక్కి— వీ—ధ—రు—గు...' అని గొణుక్కుంటూ లేచి, పక్కబట్టలు మడత పెట్టడం ప్రారంభించాడు.

ఆ కోడలు మహారాణిగారు, వంటింట్లో దిగమారిపోయింది గనుక— కాకపోయినా, పొద్దెక్కుతోంటే, మంచంమీద పడుకున్న మావఁగారు బతికాడో, చచ్చాడో చూడ అక్కర్లేదూ — కాస్త పక్క బట్టలు అందుకుని మడత పెడితే తప్పా—

ఆలోచనలు సాగిపోతున్నాయి. అయినా పాపం, ఆ పిల్లకేం తెలుసు-తను లేచాడో లేదో !— రాత్రి దోమలతో నిద్ర పట్టక పట్టక, బద్ధకంగా పడుకుని ఉంటాడని లేపలేదేమో !

ఏదో వెలితి—వంటరితనం— అసంతృప్తి— మనసులో నలుమూలలా అలుము కుంటున్నాయి.

ఏభై అయిదు సంవత్సరాలు మీద పడే వరకూ చేసిన సర్వీసేకాక, మరో మూడేళ్ళ ఎక్స్‌టెన్షన్ సర్వీసుకూడా చేసి, రిటైర్డ్ విశ్రాంతి అనే బరువైన బాధ్యతని విసుగ్గా భరిస్తున్నాడు.

భార్య పోయి ఇంకా సంవత్సరంకూడా కాలేదు. ఆయనకా యింట్లో ఎవరూ లేదు లేరనిపిస్తుంది. మనస్సులో చిత్రమైన అనుమానం—తన నెవ్వరూ ప్రత్యేకంగా చూడరనీ, తన జీవితం ఇంక త్వరలో ముగిసిపోవాలనీ — ఇంకా ఏవేవో ఊహలు—

వీధరుగుమీద ఉన్న చెంబుడు నీళ్ళతో మొహం కడగడం పూర్తిచేసి, తన కుర్చీలో మొహం తుడుచుకుంటూ కూర్చు న్నాడు.

'కాఫీ తీసుకోండి'—స్టీలుగ్లాసు పుచ్చు కుని నిలబడిన రాజ్యాన్ని తేరిపార చూశా డాయన.

ఆమె ఆయిన్ని కన్నతండ్రిలాగ ఆద రించి చూస్తుంది.

మితభాషిణిగా, అణకువతో, ఎదుటివారి మనసెరిగి, మసలగలిగే రాజ్యంమీద కూడా ఆయనకి ఈ మధ్య చికాకు కలుగుతోంది.

ఆయనకో ప్రత్యేకత కావాలి. కాని — రాజ్యం ఆయనని అందరితో సమానంగా చూస్తోంది.

కాని, తను ఆ యింట్లో ప్రత్యేక వ్యక్తి.

అది ఈనాటిది కాదు. ముప్ఫయి సంవత్సరాలుగా తను ఆ యింట్లో ప్రత్యేక వ్యక్తి.

ఒక అన్న, ఒక తమ్ముడుతో పశుపతిరావు సామాన్య సంపన్నుల యింట్లోనే పుట్టాడు.

అన్నగారు చదువూ, సంధ్యా లేకుండా ఉన్న భూముల్ని చూసుకుంటూ గడపడం, తమ్ముడు పినతండ్రిగారికి దత్తత వెళ్ళిపోవడంతో, పశుపతిరావొక్కడే చదువుకుని, ఉద్యోగస్థుడయ్యాడా యింట్లో.

అందుకని, ఆయనతల్లి, ప్రత్యేకంగా చూసేది అందరికంటె. అతనికని రోజూ ప్రత్యేకించి పెరుగు తోడు పెట్టించడం, అతని కిష్టమైన కూరలూ, పదార్థాలూ ప్రత్యేకించి చేసేది. ఆయనకీ అదే అలవాటైపోయింది.

ఆ ప్రత్యేకత, ఆ సుఖం, మొన్న మొన్నటివరకూ — అంటే భార్య పోయే వరకూ, సాగింది.

ఆమె మరణంతో అతనిలో బలహీనతలు బయటపడి తలెత్తుతున్నాయి.

కోడలు రాజ్యం నలుగురితోనూ చేస్తుంది నలుగురితోనూ పెడుతుంది.

పశుపతిరావు, రాజ్యం ఇచ్చిన కాఫీ తాగి, గ్లాసు పక్కన పెట్టాడు.

మనుమరాలు సుగుణ అది తీసుకుని లోపలికి వెళ్ళిపోయింది.

తెలుగువార్తలు వస్తున్నాయి వీధి వెంట వెడుతూ ఆచార్లుగారు పలకరించారు —

'ఏం రావుగారూ — డాక్టరు దగ్గరకి వెళ్ళారట నిన్న — అమ్మాయి రాజ్యం చెప్పింది. అసలేమిటి! ఇప్పుడెలా ఉంది!—' అంటూ.

'ఆఁ...బాగానే ఉన్నానండి — కొంచం రక్తపుపోటు వుంది. ఆహారం జాగ్రత్తగా తీసుకోవాలి — '

పశుపతిరావు మాటలు పూర్తయేలోపలే ఆచార్లుగారు గేటుదాటారు — వస్తానంటూగా.

పశుపతిరావు స్నానాదికాలు పూర్తిచేసుకుని, దేవుడిముందు కూర్చున్నాడు.

అలవాటుపడిన ఆ పూజా కార్యక్రమం చేసేస్తున్నాడు. కాని, అతని మనస్సు మనస్సులో లేదు.

ఇంట్లో హడావిడిగా వుంది. పిల్లలు, స్కూలు టైమయిపోతోందని, అన్నాలు పెట్టమని గొడవ చేస్తున్నారు.

వంట ఎంతవరకూ అయిందీ ఒకమాటు వంటింట్లోకొచ్చి, అడిగి వెళ్ళాడు భానుమూర్తి.

రాజ్యం అటు పిల్లలతో, ఇటు పనితో సతమతం అవుతోంది.

ఆఖరివాడు బుజ్జి, తల్లి కొంగుపట్టుకుని అడుగుతున్నాడు —

'అమ్మా, ఆ కూర ఎందుకలా తీస్తున్నావే!'

ఆమె ఓర్పుతో సమాధానం చెబుతోంది —

'అది తాతగారికి బాబూ — డాక్టరుగారు తాతగారిని ఉప్పు తినొద్దన్నారు కదూ — అందుకని, ఉప్పు వెయ్యకుండా తీసేస్తున్నాను.'

'ఎందుకే అలాగన్నారూ.'

'తాతగారికి వొంట్లో బాగుండలేదని అన్నారుగాని...నువ్వలా వెళ్ళి ఆడుకో... అన్నం ఉడకగానే నీకు పెడతా...విసిగించకు —'

పశుపతిరావు పూజ చించి లేచాడు.

పూజలో వున్నంతసేపు, ఆయనకి ఆ సంభాషణ అంతా వినిపిస్తూనే ఉంది.

ఆయనకోసం తీసిన, ఆ ఉప్పు లేని కూరమీద చాలా కోపం వచ్చింది.

మునుపటి రోజుల్లో తనకోసం జరిగిన ప్రత్యేకత వేరు.

ఇప్పుడు —

తనకొక రుచీ, పచీ లేని ప్రత్యేకత.

పశుపతిరావుకి వయస్సు వచ్చినకొద్దీ, ఒక విధమైన మనస్తత్వం ఎక్కువవుతోంది. తన ఆరోగ్యం కోసం వాళ్ళు తనకి చేసేది నచ్చక, ఏదో తీరని అన్యాయం జరిగిపోయినట్టనిపిస్తోంది.

'భోజనానికి రండి తాతగారూ...' అంది సుగుణ.

ఏదో ఆలోచిస్తూ కూర్చున్న అతనికి వినిపించలేదు.

'తాతగారూ...మిమ్మల్నే...అన్నానికి...' చెయ్యి పట్టుకుని కుదుపుతున్న సుగుణ కనబడింది అప్పటికి.

'ఆఁ...ఆఁ...వస్తున్నానమ్మా — నువ్వు నడు...' లేచాడాయన.

కంచంలో ఉప్పు లేని కూర — పథ్యం పచ్చడి.

'నెయ్యి వొద్దన్నారు డాక్టరు గారు — మానివెయ్యనా?' రాజ్యం ప్రశ్నించింది.

ఆ కంచం ఎత్తి ఆమె మీదికి విసరాలన్నంత కోపం, ఏడుపు వచ్చాయి ఆయనకి.

కోపం దిగమింగేసుకున్నాడు. నోటంట మాట పెగలక, సౌంజ్ఞలతోటే గడిపి, ఏం వేయించుకున్నాడో, ఎలా ముగించుకున్నాడో. అలవాటు లేని భోజనం అయిందనిపించాడు.

లేచి, ముందు గదిలో తనకోసం వేసిన మంచందగ్గర కొచ్చాడు.

ఆ మంచంమీద బుజ్జిగాడు లేచి నిలబడి గంతులువేస్తూ ఏవో పాటలు పాడుతున్నాడు.

వాళ్ళ బామ్మ బ్రతికుండగా పిల్లల్ని నోరెత్తనిచ్చేది కాదు. నిశ్శబ్దంగా అన్నం తినడం, అటో యిటో ఆడుకోవడానికి పోవడం — అంతేగాని, యిలా కేకలూ, ఈలలూ వేస్తే వీపు విమానం మోత మోగించేది.

ఏరీ! ఇప్పుడు తనని చూసేవాళ్ళేరీ! —

వాణ్ణి నోరు మూయించమని రాజ్యంతో చెప్పడం సిగ్గుచేటు! — ఖర్మ...

ఒకటే అరుపులు కేకలు — 'ఒరేయ్ బుజ్జీ — నువ్వవతలికి వెళ్ళి ఆడుకో' అన్నాడాయన.

'నువ్వే అవతలికి పో' —

అనాలోచితంగా వాడిచ్చిన సమాధానం పశుపతిరావుని ఉడికించింది.

'ఛీ వెధవా — వెళ్ళు ముందు' — కేకలేసి, కళ్ళెర్రజేశాడు.

'అమ్మోయ్ —' అంటూ వాడు ఏడుపు మొదలెట్టాడు. రాజ్యం వాణ్ణి ఊరుకోబెట్టలేక మరి రెండు తగిలించింది.

వాడు గోల.

పశుపతిరావు మనసు వికావికలైపోయింది.

## లిటక్విజ్ నెం 58 – 18 క్లూలు

1. ఏ వ్యక్తి యొక్క అధికారము/సంపన్నత అడుగంట నారంభించునో, అతను తనకు విద్వేషపూరితులైన విమర్శకులే తప్ప మిత్రులు లేనట్లు తరచుగా గుర్తించును.

2. మనము చేయు పనులను తూచి చూచునట్టియు, మరియు కొలచునట్టియు, అనుమతించునట్టి యులేకనిరాకరించునట్టియు ఒక మౌన న్యాయ నిర్ణేత మనలో ప్రతి వారిలో నున్నాడు. ఆన్యాయనిర్ణేతను మనము మోసముతో / లంచమిచ్చి వశపరచుకొనలేము.

3. చింత/భయము ప్రజల ఆరోగ్యమును, ఆనందమును నిశ్శబ్దముగా హరించును.

4. ఇవి విరుద్ధమైన / అస్థిరమైన విలువలు గల రోజులు.

5. మనము దేనిని వాంచించెదమో దానిని గాక దేనికి అర్హులమో/దేనిని అర్పించెదమో, దానినే మనము జీవితములో పొందెదము.

6. పని కాక, వ్యాకులత మనలను ఉత్సాహ రహితునిగా/అలసిన వానినిగా జేయును.

7. విద్య / నివేదన యొక్క మహత్తర కార్యములో, ఏ వ్యక్తియు అందుబాటులో లేనివాడు కాడు.

8. ఈ ప్రపంచపు నాయకులు ఎల్లప్పుడు ఆవేశ / ఉత్సాహ పూరిత వ్యక్తులుగనే యుండిరి, మరియు ఉన్నారు.

9. మానవుని వలెనే, అనుభవము / అభివ్యక్తత ఆరంభములో బలహీనము, ప్రయోజనశూన్యమునైనను, కాలానుగతముగా ప్రౌఢత్వమును మరియు పట్టుత్వమును పొందును.

10. క్షమా/దయాగుణము యొక్క శీతల బిందువులచే మాత్రమే ప్రతీకారాగ్ని చల్లార్పబడగలదు.

11. మీరు ఆరోగ్యంగా/ప్రసన్నంగా నున్నప్పుడు మాత్రమే మీ శరీరము, మీ మనస్సు, మరియు మీభావనలు సంతులితముగానుండును.

12. మనోవికారము / సినిమాల యొక్క ప్రభావమునకు మనమెంతో, పిల్లలు కూడ అంతగనే లోనగుదురు.

13. మనమందరము, ప్రేమింపబడుచున్నట్లును, మరియు, గౌరవింప/ఆకాంక్షింపబడుచున్నట్లును భావింప నపేక్షింతుము.

14. ఆధునిక కాలము వైజ్ఞానిక/సామ్యవాద ప్రవృత్తి కలిగియున్నది.

15. మనము, ఏ విషయమునైనను, దానియందు ప్రతిభ/అభిరుచిలేనిదే, నేర్చుకొనలేము.

16. తర తరాలుగా, అధ్యాపకుల/ఆధ్యాత్మిక వేత్తల పట్ల సమాజము యొక్క వైఖరి మిక్కిలి అసంగతముగా నున్నది.

17. ప్రశాంత, సుస్థిర వదనము వెనుక భీతి/బాధ మరుగుపడి యుండగలవు.

18. తన భావన/సమయములో జీవించు మానవుడు యదార్థముగా బీదవాడే.

## No. 58

(1) A man whose authority or prosperity begins to slip often discovers that he has no friends, only hostile critics.

(2) There is a silent judge in each of us weighing and measuring our acts, approving or disapproving. We cannot **Bluff**/**Bribe** this judge.

(3) **Care**/**Fear** silently robs people of good health and happiness.

(4) These are times of **Conflicting**/**Melting** values.

(5) We get from life not what we would ask for, but what we **Deserve**/**Donate**

(6) Not work but worry makes us **Dreary**/**Weary**.

(7) In the high task of **Education**/**Emancipation**, no man is an island

(8) The leaders of this world always have been and are men of **Emotion**/**Enthusiasm**.

(9) Like man himself, **Experience**/**Expression** is feeble and apparently purposeless in its infancy, but acquires maturity and strength with age

(10) The fire of revenge can only be quenched by the cool drops of **Forgiveness**/**Kindness**.

(11) When you are **Healty**/**Hearty**, your body, your mind, and your emotions are in balance.

(12) Children are just as susceptible to the influence of **Moods**/**Movies** as we.

(13) We all like to feel that we are loved and **Respected**/**Wanted**.

(14) The modern age has a **Scientific**/**Socialistic** temper.

(15) We cannot learn anything without having a **Talent**/**Taste** for it.

(16) Through the ages, society has been highly ambivalent in its attitudes to **Teachers**/**Thinkers**.

(17) **Terror**/**Trouble** can hide behind a calm, composed face.

(18) Poor indeed is the man who lives only in his own **Thought**/**Time**.

**గమనిక:** పై క్లూలు ప్రసిద్ధ గ్రంథకర్తల పుస్తకములనుండి తీసుకొనబడినవి. అవి పూర్తి వాక్యములు మరియు వేరువేరుగా పూర్తి అర్థవంతమైనవి. గ్రంథకర్తలు, వారి పుస్తకముల పేర్లు ఆఫిషియల్ సొల్యూషన్ తో పాటు లిటక్విజ్ వీక్లీలో ప్రచురించబడును. లిటక్విజ్ వీక్లీ ఉచిత కాపీని అడిగి తీసికోండి.

## మనిషికి మరో మలుపు

రజాకి 'ఆ యింట్లో మరో రెండు గదుల్లో, మంచాలు ఖాళీగా వున్నాయి' ఎక్కడ పడుకున్నా, తననెవ్వరూ కాదనరు. కాని, తనెందుకో చికాగ్గా వున్నాడు. చిన్నవాడితో తనకి పంతాలేమిటి? ఫలితం— వాడికి దెబ్బలు

ఇలా ఆలోచనలతో పశుపతిరావు నిద్రలోకి జారుకున్నాడు.

మెలకువ వచ్చేసరికి, భానుమూర్తి ఆఫీసునుంచి వచ్చివున్నాడు. పిల్లలందరూ హడావిడిగా స్నానాలు చేసి మంచి మంచి బట్టలు వేసుకుంటున్నారు.

సుగుణ పరుగునవచ్చి — 'తాతయ్యా — మేం సినిమాకి వెళ్తున్నాం. నువ్వొస్తావా, మంచి సినిమా — ఊ...వస్తావా?' కాళ్ళకి బూట్సు తొడుక్కుంటూ అంటోంది.

'ఎంచక్క సినిమా...' అంటూ బుజ్జిగాడు తాతగారి దగ్గరకొచ్చి చొక్కా గుండీలు పెట్టమన్నాడు.

వాడి ముఖం చూడడానికి పశుపతిరావుకి బాధైంది. వాడదేమీ పట్టకుండా—

'తాతయ్యా! నువ్వు కూడా వస్తావు కదూ – బలే బలే — నువ్వూ నేనూ ఒకచోట – ఏం...' అంటూ బుల్లిబుల్లి చేతులతో చొక్కా సర్దుకుంటున్నాడు.

భానుమూర్తి 'నాన్నా, మీరు కూడా రండి, సరదాగా తిరిగొద్దాం—' అంటూ గదిలో కొచ్చాడు.

'రండి...అని ఇంకా నెమ్మదిగా అంటూ' రేవిటండీ — తప్పకుండా రావాలి. రండి మరి—' అంటూ రాజ్యం కాఫీ తెచ్చియిచ్చింది.

'లేదమ్మా — నేను రాలేను — అయినా మీరంతా హాయిగా వెళ్ళిరండి. నేను కాసేపిలా పార్కులో కూర్చుని, తరవాత ఇంటికొచ్చి, విశ్రాంతిగా పడుకుంటాను. ఆచార్యులుగారొస్తానన్నారు అంతగా తోచకపోతే ఓ ఆట చదరంగం వేస్తాం.'

'ఆఁ...ఎందుకంత యిది! సరదాగా తిరిగి రావచ్చు రండీ—'

'ఎందుకూ? ఎంత? తొమ్మిదివ్వరకల్లా వచ్చేస్తారు గదమ్మా...వెళ్ళండి— వెళ్ళండి—టైమవుతోంది.'

'వంట్లో స్వస్థతగా లేకపోతే చెప్పండి. మానేస్తాం మేంకూడా—మరోసారి అంతా

కలిసే వెళ్లచ్చు' అంది రాజ్యం.

'అబ్బెబ్బే...అంతసేపు సినిమాలో ఏకధాటిగా కూర్చోలేను. మ రే ం లే దు. వెళ్లండి'

వాళ్లు వెళ్లిపోయారు

ఇల్లంతా నిశ్శబ్దంగా ఉంది. పశుపతిరావు మనస్సు ఖాళీ అయిపోయింది. తను రానంటె, తనని బతిమాలి, తన కోసం ఆగిపోతామని కూడా అన్నవాళ్లు వెళ్లిపోగానే, అతనికి మనస్సు చివుక్కుమంది.

తనే వంటరితనం భరించలేడు. మనిషికి కొంత వయసొచ్చేవరకూ తల్లితోడుంటుంది. ఆ తరవాత భార్య తోడుంటుంది. తనకి ఈ యిద్దరూ దూరమయ్యారు. తను జీవితం త్వరగా ముగించాలి. తను చనిపోతే! పశుపతిరావు గుండె దడదడలాడింది. లోకంలో ఎంతోమంది చనిపోతున్నారు. వారిలో తనూ ఒకడు.

తనకోసం ఎవరు బాధపడాలి? ఎవరూ బాధపడరు. అదేవిటి? భాను తనకోసం ఎంతో ఏడుస్తాడు. పది సంవత్సరాలుగా తనతో కలిసి మెలిసి వున్న రాజ్యం బాధ పడదూ?

ఎందుకు పడదూ—

ఆమెకు తనంటే ఎంతో ఆపేక్ష. ఒకసారి అందికూడా—

మిమ్మల్ని చూస్తుంటే, మా నాన్నని చూసినట్టుంటుందని.

కాని...

ఎందుకో—అందరికీ...

ఏదో ఆలోచించుకుపోతున్న అతని మనసులో ఒక జ్ఞాపకం మెదిలింది. తన పెన్షన్ కాగితాలు వచ్చాయి. రేపు వెళ్లి డబ్బు తీసుకోవాలి. నాలుగునెలల మొత్తం.

రేపు తెచ్చి, రాజ్యంచేతిలో పెట్టాలి. ఆమెనీ, పిల్లల్నీ, మంచిబట్టలు కొనుక్కోమని చెప్పాలి. కాకపోతే, ఆ డబ్బు దాచవలసిన అవసరం ఏముంది. ఏమీలేదు—

తనని కొడుకు పోషించకపోయినా, తన జీవితం వెళ్లదీసే స్తోమత్తు తనకుంది. రేపు ఈ రోజులా మర్చిపోకుండా డబ్బు తేవాలి...

పార్కుకి వెళ్లబుద్ధికాలేదు. ఆచార్యులు గారు రాలేదు. పశుపతిరావు సగం నిద్రలో ఆలోచనలతో అటూ ఇటూ దొర్లుతూంటే, తలుపు చప్పుడు...పిల్లల

## మనిషికి మరో మలుపు

గొడవ—

హడావిడిగా అందరూ ఇంట్లో జొరబడ్డారు.

'నిద్రపోతున్నారా!' అడిగింది రాజ్యం.

'లేదమ్మా—ఇప్పుడే పడుకుంటాను. సినిమా బాగుందా?'

'బాగానే వుంది.'

రాజ్యం త్వరగా బట్టలు మార్చుకొని భోజనాలు ఏర్పాటు చేసింది. పశుపతిరావు కంచంలో గోధుమపిండి పుల్కాలు.

అవే కా వా ల ని బుజ్జి మారాం పెట్టాడు.

నోరు తెరిచి, అడగకపోయినా, సుగుణకికూడా అవి తినాలని వుంది. అది గ్రహించి, ఇద్దరికి చెరొకటి పెట్టి, తను తిన్నాడు. ఆకలి తీరలేదు. వెలితిగా వుంది.

రాజ్యం మరికొంచం తయారు చేసి వుంటే బాగుండేదనిపించింది.

బుజ్జి, ఆర్తి తాతగారిదగ్గరే పడుకున్నాడు. పశుపతిరావు పసివాణ్ణి దగ్గరకి తీసుకుని పడుకున్నాడు.

* * *

ఎండ చుర్రున మాడుస్తోంది. రిక్షా కోసం అటు ఇటూ చూసి, నడక సాగించాడు పశుపతిరావు. కాళ్లు దడదడ లాడుతున్నాయి. ఏభై సంవత్సరాలు దాటగానే, రిటైర్మెంట్ ఎందుకవసరం ఉన్నారో, ఇప్పుడర్థమవుతోందతనికి.

రిక్షాల జాడలేక, అలాగే నడుస్తూ జేబులో డబ్బు చూసుకున్నాడు. రెండు వందల డెబ్బయి ఉన్నాయి.

ఈ డబ్బు రాజ్యాని కిచ్చేయాలి. తెలివైన పిల్ల. డబ్బు వృధా చెయ్యదు.

భాను, రాజ్యం, ఒక వంద, మిగిలినది పిల్లలకి—

ఏవో ఆలోచనలు...నడక...ఆయాసం. కళ్లు తిరుగుతున్నాయి...హాస్పటల్ గుమ్మం ఎక్కుతూ 'హమ్మయ్య' అనుకున్నాడు.

డాక్టరు సుందరం సాదరంగా పలకరించి, పరీక్ష చేశాడు.

'ఎలాగైనా, మీరు ఆలోచనలు బాగా తగ్గించాలి.' అన్నాడు.

'తీవ్రంగా ఆలోచించడం, వ్యధ పడడం రక్తపు పోటుకి మంచిది కాదు. అయినా మీకు బాధ్యత ఏమీ లేదుగా! — అన్నీ మీ భాను చూసుకుంటాడు కదా!' అన్నాడు.

'అవునోయ్—నాకెందుకూ? ఏం ఆలోచించనే!—' అన్నాడు ఏమనాలో తోచక.

సుందరం, మందులషాపులో కొనాల్సిన మందులుకూడా కుర్రాడిచేత తనే తెప్పించి, రిక్షా పిలిపించి, ఇంటికి పంపాడు పశుపతిరావుని.

గుమ్మంలో రాజ్యం నిలబడి, రిక్షాలోంచి దిగే పశుపతిరావుని చూసి, చటుక్కున లోపలికి వెళ్లిపోయింది. తనని పలకరించకుండా, ఆ విధంగా లోపలికెందుకు వెళ్లిందో అర్థం కాలేదతనికి.

రిక్షావాడికి డబ్బు లిచ్చేంతలో సుగుణ చల్లటి నీళ్ల చెంబుతో రెడీగా నిలబడి వుంది. కాళ్లు కడుక్కుని, అయిదు నిమిషాలు విశ్రాంతి తీసుకున్నంతలో, భోజనానికి పిలుపు వచ్చింది. అది పూర్తవగానే రాజ్యాన్ని పిలిచి, డబ్బు చేతిలో పెట్టి, పిల్లల్నీ, ఆమెనీ బట్టలు కొనుక్కోమన్నాడు.

'ఎందుకండీ యిప్పుడు—' అంది.

'దాచికేముంది. ఎప్పుడైతే యేం! తీసుకోమ్మా! ఏదో నీకూ, పిల్లలకీ బట్టలు వస్తాయి కదా...'

'ఏమిటో మీకంతా పిచ్చి...' రాజ్యం డబ్బు జాగ్రత్తగా అందుకుని లోపలికి వెళ్లిపోయింది.

ఇలా అప్పుడప్పుడు డబ్బు ఇవ్వడం, కోడలి మంచితనం సంపాదించుకుని, నీ ఉనికి గట్టి చేసుకోవడానికి కాదూ? అని మనస్సు నిలదీసినప్పుడు. ఖంగారు పడిపోతూ...తన బలహీనత కప్పి పెట్టుకోవడానికి ప్రయత్నం చేస్తాడు పశుపతిరావు.

* * *

సాయంత్రం పార్కునుంచి తిరిగివచ్చిన పశుపతిరావుకి ఇంట్లో హడావిడిగా ఉండడం కనిపించింది.

చీకటి పడుతోంది. అతను కుర్చీలో కూర్చోగానే, పిల్లలు, కొత్త బట్టలు తెచ్చి చూపించడం మొదలుపెట్టారు.

సుగుణ—బుజ్జి—పెద్దాడు—అంతా ఎంతో ఆనందంగా నవ్వుతూ, ఒకళ్ల మాట ఒకళ్లు వినిపించుకోకుండా—ఒకరి

కొకరు అడ్డంవస్తూ, కసురుకుంటూ— పశుపతిరావుకి బట్టలు చూపిస్తున్నారు.

'ఇది సుగుణ గౌను.'

'ఇది బుజ్జిగాడి లాగు'

'ఏమ్ బాగులేదు'—పెద్దాడి కామెంట్.

బుజ్జిగాడి తారస్థాయి ఏడుపు.

పశుపతిరావు మందలిస్తూ బుజ్జిని దగ్గరగా తీసుకుంటూ, 'ఈ లాగు బాగు లేదన్నవా డెవ్డ్రా—అబ్బో! దీనికి చమ్కీ కూడా వుందిరా! పెద్దాడి లాగు చూడు బోసిగా...' బుజ్జిగాడు కళ్లు తుడుచుకుని నవ్వాడు.

పశుపతిరావుకి నవ్వొచ్చింది. కూడదనుకుంటూనే తనకేమైనా వాటిల్లో కొన్నారేమోనని చూశాడు...ఛ...ఎలా తెలుస్తుంది వాళ్లకి? తనేమైనా కొనమన్నాడా?—నవ్వుకున్నాడు తన లౌకికానికి—కాని—

'ఒరే నాన్నా బుజ్జీ... మరి...మరి... నాకేదిరా చొక్కా...' అని అనకుండా వుండలేకపోయాడు

'అమ్మా!...నే నియ్యను...అమ్మ నడిగి కొని పెడతా నుండేఁ...ఏఁ...' అంటూ వాళ్లోంచి జారిపోవడం మొదలుపెట్టాడు.

పశుపతిరావుకి గుండె ఝల్లుమంది.

మళ్లీ నవ్వుతూనే — 'ఏమనగలుగుతావు?' అన్నాడు

'ఏవఁనా...ఏవఁనంటే ... మరేమో... తాతయ్య యేడుస్తున్నాడూ...వో చొక్కా కొందావాఁ...అనే—ఏఁ...'

ఈ మాటలు పసివాడు తెలియక అన్నా అతనికి కొట్టినట్టయింది.

వాడు వాళ్లోంచి జారిపోయి పరిగెడుతుంటే, చటుక్కున పట్టుకుని, 'హోరి వెధవాయా—నాకే వున్నాయి డబ్బులు. నేనే కొనుక్కుంటాను...' అన్నాడు.

'అమ్మా! నీ డబ్బులు దాచుకునీ... మా డబ్బులు అడిగావా...ఆఁ...చెప్తానుండు అమ్మతో.' చేయి జారిపోయాడు బుజ్జి.

సుగుణ, పెద్దాడు బట్టలు మడతలు పెడుతున్నారు, వాళ్లల్లో వాళ్లు వెక్కిరించుకుంటూ—నవ్వుకుంటూ— బట్టల్ని పొగుడుకుంటూ.

పశుపతిరావుకి సిగ్గు, ఉక్రోషం వచ్చాయి కుర్రవెధవ జారిపోయాడు. లేకపోతే జబ్బ పుచ్చుకుని, ఆ నాలుక తెగ్గోసి పారేసును.

'మీ'...'మా'...ట! వీడెవడో!—

అతనికి ఉడుకుమోత్తనం వచ్చింది.

వాడు వెళ్లి కోడలిదగ్గర అలా అంటే, ఎంత కుర్ర వెధవ...నవ్వులాటకన్నా...ఏం అనుకుంటుంది? వాళ్లేం అనుకున్నారో అసలు! — ఏం కొనుక్కున్నారో! తనే వాళ్లకి డబ్బిచ్చి — ఇలా అంటే, ఆ అమ్మాయి భానుని పంపించి తెప్పిస్తుందేమో!...ఛీ ఇలా మాట్లాడా డేమిటి తనీవేళ!

పశుపతిరావుకి తనమీద తనకే అసహ్యం వేసింది.

కుర్రవెధవ...బుజ్జిగాడు కాదు—తను—

అయినా, ఈ వుడుకుమోత్తనం ఎందుకు తనకి? వాడితో తను వేళాకోళాని కన్న మాట పట్టుకుని—లోపల్లోపల వాళ్లతో అనలేక, ఇలా బయట పడ్డానని



వాళ్ళ అనుకుంటే! — ఛీ...ఛీ...

పశుపతిరావు ఒక్కఉదుట్న కుర్చీలోంచి లేచాడు.

బుజ్జిగాడు ఈ నడవలోనే తిరుగుతున్నాడింకా. వంట యింట్లోకి వెళ్ళకుండా పట్టుకుని అలా తీసుకుపోతే!

వాడు—సుగుణతో ఘర్షణ పడుతున్న వాడల్లా పశుపతిరావుని చూసి— 'ఊః... వేనియ్యను. అమ్మా చూడవే! తాతయ్యకి...'

అరవబొయ్యేవాణ్ణి పట్టుకుందుకు గబుక్కున పరవాపరుగు నటిస్తూ పరిగెట్టబోయిన పశుపతిరావుకి బొడ్డునుంచి జారిన పంచె కొస కాళ్ళల్లోచిక్కుకుని తెట్టికిల పడ్డాడు.

శరీరాని కేదో కుదుపు...కుర్ర వెధవ— చెప్తాడు...నాకు తెలుసు—నేను పసి వెధవ కంటె నికృష్టంగా వున్నాను.

రాజ్యానికి నేనన్న మాటలు వాడు చెప్ప కూడదు. అయ్యో! పరపతి...మెహర్బానీ... మొహమాటం...అంతా నీచత్వం—

మెరుపు మెరిసి ముక్కలైనట్టు, ఒకే క్షణంలో మెదడు కుదిపేసే లనేక ఆలోచనలు!

వణుకు ఎక్కువైంది.

పిల్లలు గొల్లుమనడం, లీలగా...బుజ్జిగాడు అక్కడే వుండి యేడవడం...కనిపించాయి.

తన ఆలోచనల కింకా స్వస్తత చిక్క లేదు.

# మనిషికి మరో మలుపు

రాజ్యం గాబోలు...చెయ్యి ఆసరా యిచ్చింది...వెళ్ళి పడుకున్నాడు.

ఆయాసం ... ఊపిరి అందనట్టుగా ఉంటోంది.

తను వొణుకుతున్నాడు గావును!

'ఏమిటి? ఏం జరిగింది — ఆః—ఏం చేశార్రా వెధవల్లారా!' అడుగుతోంది.

రాజ్యం—'పొండి ఇక్కణ్ణించి — ఒరే పెద్దాడా, మీ నాన్నని పిల్చుకురా—శ్రీనివాస చేనేతకొట్టుకి వెళ్తానన్నారు...ఇంకారాలేదు ...చూడు; చప్పున రమ్మను... ఊః— వెళ్ళు—'

పశుపతిరావు స్థిమితపడి మాట్లాడుదామనుకుంటుండగా యీ మాటలు వినిపించాయి. మళ్ళీ గాబరా—వీడు చెప్పేసివుంటాడు. రహస్యంగా కబురంపి వుంటుంది. ఏదీ...ఇప్పుడేగా...అనవసరం...ఛీ... చెత్త ఆలోచనలు అనుకుంటూనే, ఎందుకూ కొరగాని ఆలోచనలు చేస్తున్నాడు.

మెదడు అలిసేకొద్దీ, బాధ యెక్కువవుతోన్నట్టుంది. ఏదో మగత...

మళ్ళీ కళ్ళుతెరిచేసరికి పక్కన డాక్టరు సుందరం, కొడుకు భాను ... వున్నారు. మంచానికి పక్కనే స్టూలుమీద ఏవో బట్టల పాకెట్లున్నాయి.

సుందరం అంటున్నాడు.

'ఈ బ్లడ్‌ప్రెషర్ వున్నవాళ్ళున్నారే— ప్రతి చిన్న విషయాన్ని చాలా సీరియస్‌గా, తీవ్రంగా, ఆలోచిస్తారు. అలాంటప్పుడు యీ రకంగా పాల్పిటేషన్ రావడానికి అవకాశం ఉంది. ఇంట్లో అందరూ మీనాన్నని కనిపెట్టుకునివుండి, ఎక్కువ సంతోష పెట్టడానికి ప్రయత్నించాలి.

కళ్ళిప్పిచూసిన పశుపతిరావు గొంతుకలో కొంచం హార్లిక్స్ పోసింది రాజ్యం.

'నాన్నగారు, చేనేత బట్టలు ఎక్కువ ఇష్టంగా వాడతారు, అందుకని, అందరికీ మామూలు బట్టలుకొని, ఆయనకోసం ప్రత్యేకంగా శ్రీనివాసాలోకి వెళ్ళాను. ఇవిగో ఇవికొని పేక్‌చేయిస్తున్నాను...ఏదీ...వాళ్ళని పంపి గంటకూడా కాలేదు...అక్కడో ఫ్రెండ్ కలిస్తే మాట్లాడుతూ ఉండిపోయాను— ఇంతలో మావాడొచ్చాడు — ఖంగారుగా వచ్చాను.' భాను సుందరంతో ఇంకా ఏదో మాట్లాడుతున్నాడు.

పశుపతిరావింకేమీ వినలేదు.

తన మనస్సుకి తగిన జబ్బే, తనకి వచ్చిందనిపించింది. ప్రతిదీ అనుమానం— ఎదుటివారిని అనుమాన దృష్టితో చూడడమే సరిపోతోంది.

పెద్దతనం వచ్చినకొద్దీ, పసితనంలోలాగా, ఇతరుల మీద ఆధారపడడం సహజం. అయినా, పసితనపు మూర్ఖత్వం తనది గాని, బుజ్జిగాడిది కాదు.

నాన్నగారికి విశ్రాంతి కావాలట!

ఉండకూడనిదే విశ్రాంతి! అది ఎక్కువయే యీ ఆలోచనలు!

నాకు అంటెండవాల్సింది వాళ్ళుకాదు. ప్రతి విషయాన్ని స్పోర్టివ్‌గా తీసుకుని, వాళ్ళందరి ఆనందాన్ని తనూ పంచుకోవాల్సిన వయస్సిది!

'నాన్నా...ఎలాగుంది—' మంచంమీద, దగ్గరగా కూర్చున్నాడు భాను.

అతని చేతిని ఆప్యాయంగా తన చేతిలోకి తీసుకుంటూ—

'నాకేం భయంలేదు కదురా?' అన్నాడు పశుపతిరావు.

'మేమంతా ఉండగా మీకు భయం ఎందుకు?' అన్నాడు భాను.

'అవును—'

తృప్తిగా ఊపిరితీసుకుని, విశ్రాంతిగా సర్దుకుని, వొత్తిగిలి పడుకున్నాడు పశుపతిరావు. ●


పై వారమే ప్రారంభం:

కొత్త సీరియల్ నవల

లలిత

రచన

శ్రీమతి జయలక్ష్మి